# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 111 గుంటూరు, బుధవారం 31- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-







## అమృతం

ప్రియతమ నాయకుడి
విగ్రహాలకు పాలాభిషేకాలంట

దొంగ స్వాముల పాదములకు
పాలాభిషేకాలంట


పాల్లేక ఆకలితో అలమటించే
శిశువుల రోదనలు మరిచిపోయినారా

ఆకలితో అలమటిస్తు కాటికి కాలు
చాపిన
వృద్ధ రోగులను మరిచిపోయినారా

ఆయువు నిలబట్టాల్సిన క్షీరం
ఆవిరై పోతుంటె గోమాత
పడిన బాధ మరిచిపోయినారా


లేగదూడల కడుపు కొట్టి
పితికిన పాలను హీరో పోస్టర్లకి
అభిషేకాలు చేస్తూ
దూడల అరుపులు మరిచిపోయినారా

ఎంతోమంది ప్రాణాలు కాపాడే
అమృతాన్ని వృధా కాకుండా
చూడాలని కోరుకుంటూ




రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణా రాష్ట్రం
చరవాణి 9347042218


## కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం
# తుది నోటిఫికేషన్



**అమరావతి, డిసెంబర్ 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై తుది నోటిఫికేషన్‌ను ఇవాళ(మంగళవారం) విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు రేపటి(బుధవారం) నుంచి అమల్లోకి రానున్నాయి. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చింది. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొండుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో కూటమి సర్కార్ చేర్చింది.

అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్‌తో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాలను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరసేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది.

తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్థత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడుతుంది. ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సమగ్ర సేవలు, వేగవంతమైన పరిపాలన, వనరుల సమర్థవంతమైన వినియోగం అందించగలిగే అవకాశాలు పెరుగుతాయని ఏపీ సర్కార్ అనుకుంటుంది.

## కోనసీమ అభివృద్ధిపై పవన్ కల్యాణ్
# స్పెషల్ ఫోకస్.



**అంబేద్కర్ కోనసీమ జిల్లా, డిసెంబర్ 30 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కోనసీమ అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేసనపల్లి తుఫాన్ సెంటర్‌లో శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాలువకు సంబంధించిన ఎనిమిది కిలోమీటర్లు పొడవునా పూడికతీత పనులు, 14.5 కిలోమీటర్ల పొడవునా గట్ల పటిష్టత పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు పవన్ కల్యాణ్. రాజోలు నియోజకవర్గ రైతులకు ఐదేళ్లుగా దుఖ:దాయనిగా మారిన శంకర్ గుప్తం మేజర్ డ్రైనేజ్ సమస్యను సుబ్రహ్మణ్య షష్టి రోజున గుర్తించామని తెలిపారు. కేవలం 34 రోజుల కాలవ్యవధిలో శాశ్వత పరిష్కారం దిశగా ముక్కోటి ఏకాదశిన పనులు ప్రారంభించామని వెల్లడించారు. ఈ పనులకు రూ. 20.62 కోట్లు

2లో

## నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, బాధ్యతా యుతంగా జరుపుకోవాలి- జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్

- ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిక.
- రాబోయే నూతన సంవత్సరం%-%2026 వేడుకలను పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు ఐపీఎస్ గారు విజ్ఞప్తి చేశారు. వేడుకల పేరుతో చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.
- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజా శాంతి, భద్రతలను పరిరక్షించేందుకు జిల్లా పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టిందని, ప్రజలు తప్పనిసరిగా పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని ఎస్పీ గారు కోరారు.
- ప్రజలకు జిల్లా ఎస్పీ గారి ముఖ్య సూచనలు
- డిసెంబరు 31 రాత్రి బహిరంగ ప్రదేశాలు, రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదు.
- మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని, డ్రైవింగ్ లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే చర్యలు చేపడతామని హెచ్చరించారు.
- అతివేగం, బైక్ రేసింగ్, ప్రమాదకరంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి భారీ శబ్దాలు చేయడం, అనవసరంగా హారన్‌లు మోగించడం వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తాము.
- డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి నిర్ణీత సమయం వరకే ప్రజలు బయట తిరిగేందుకు పోలీస్ శాఖ తరపున అనుమతించడం జరుగుతుంది. ఆ తరువాత నిబంధనలు ఉల్లంఘిస్తూ బయట తిరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము.
- మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు %-% వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.
- పల్నాడు జిల్లా వ్యాప్తంగా బందోబస్తు ఏర్పాటు చేయబడింది. ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు, తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి, రాత్రి గస్తీ మరియు డ్రోన్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేస్తాము.
- బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్, డ్యాన్సులు, బహిరంగ పార్టీలు, రంగులు పూయడం, డీజే / లౌడ్ స్పీకర్లతో శబ్ద కాలుష్యం సృష్టించడం నిషేధం.
- బహిరంగ ప్రదేశాలు లేదా రహదారులపై టపాసులు, మందుగుండు సామగ్రి కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటాము.
- పెద్ద సంఖ్యలో గుమిగూడి ప్రజల స్వేచ్ఛ, శాంతికి భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాము.
- మహిళలు, యువతులపై వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.
- ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మాత్రమే మద్యం విక్రయాలు జరగాలి. నిబంధనలు ఉల్లంఘించిన మద్యం షాపులు, బార్లపై కూడా కఠిన చర్యలు ఉంటాయి.
- ప్రైవేట్ కార్యక్రమాలు నిర్వహించుకునే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలి. ట్రాఫిక్ నియంత్రణ,సమూహాల నియంత్రణ (%జతీశీషు జశీఅ‌తీశీశ్రీ%) కోసం తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలి. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాము.



ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంటివద్దనే ఆనందంగా జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో ఇరుక్కొని జైలుకు వెళ్లి కుటుంబ ఆనందానికి దూరం కావద్దని జిల్లా ఎస్పీ హితవు పలికారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు లేదా ఇబ్బందులు ఎదురైతే వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరారు.పల్నాడు జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సురక్షిత వాతావరణంలో స్వాగతించాలని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆకాంక్షించారు.

## పవన్ కల్యాణ్ హామీని నెరవేర్చేలా ప్రత్యేక చర్యలు
### - మంత్రి నిమ్మల

**అమరావతి, డిసెంబర్ 30 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఇరిగేషన్ రంగం చాలా నష్టపోయిందని ఆరోపించారు. 2017 నుంచి 2018 వరకు గత తెలుగుదేశం పాలనలో జరిగిన డ్రెడ్జింగ్ పనులు మినహా, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి పని కూడా జరుగలేదని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలసి మంత్రి నిమ్మల వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు మంత్రి నిమ్మల రామానాయుడు. డ్రైన్ ద్వారా సముద్రపు నీరు రావడంతో వేలాది ఎకరాల్లో రైతులు కొబ్బరి

2లో



## వైసీపీకి ఊహించని పాక్.. టీడీపీలోకి కీలక నేతలు



**ఎన్టీఆర్ జిల్లా, డిసెంబర్ 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. గంపలగూడెం మండలంలో వైసీపీకి చెందిన కీలక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ చేరికలు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గంపలగూడెం మండలం కొణిజర్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బొల్లా కరుణాకర్ (బుజ్జి), బొల్లా శ్రీనివాసరావు (ఎన్నారై) ఆధ్వర్యంలో వారి అనుచరులు, కుటుంబ సభ్యులు పసుపు కండువా కప్పుకున్నారు. తెలుగుదేశం పార్టీ గంపలగూడెం అధ్యక్షులు మానుకొండ రామకృష్ణ (ఎమార్కే) అధ్యక్షతన ఇవాళ(మంగళవారం) తోటమూల ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు విభాగ అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో బొల్లా కరుణాకర్ (బుజ్జి), బొల్లా శ్రీనివాసరావు (ఎన్నారై)తో పాటు వారి అనుచరులు, మహిళలు, కుటుంబ సభ్యులు టీడీపీలో చేరారు. ఈసందర్భంగా వారికి పసుపు కండువాలు కప్పి అధికారికంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు టీడీపీ ప్రభావం మరింత పెరుగుతున్నట్లు ఈ చేరికలు సూచిస్తున్నాయి.

# కోనసీమ అభివృద్ధిపై పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్.

కేటాయించామని అన్నారు. శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాల్వతో వరి, కొబ్బరి చెట్లను రైతులు కోల్పోయారని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్.
ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు వివరించారు. కేవలం 34 రోజుల్లోనే ఈ పనుల నిర్వాహణకు నిధులు కేటాయించామని చెప్పుకొచ్చారు. కొబ్బరి చెట్లకు నష్టం కలుగకుండా సంరక్షణ చర్యలు చేపడతామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.4 వేల కోట్లతో పంట కాలువలు, మురుగు కాలువలు ఆధునీకీకరిస్తామని తెలిపారు. కోనసీమ ప్రాంత%శీ%లో కోకో బోర్డు ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వంతో సంప్రదిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్ హామీని నెరవేర్చేలా ప్రత్యేక చర్యలు: మంత్రి నిమ్మల


పంట నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, శంకరగుప్తం డ్రైన్ సమస్యను అన్నదాతలు, నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని ప్రస్తావించారు. ఇరిగేషన్ నిపుణులతో ప్రత్యక్షంగా తాను పరిశీలించి, మరో రెండుసార్లు సమీక్షలు జరిపి రూ.20.77 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ కృషితో ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు.
నేడు పనులు ప్రారంభించామని అన్నారు. పవన్ కల్యాణ్ హామీని నెరవేర్చేలా, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గోదావరి జిల్లాల శాశ్వత ముంపు పరిష్కారానికి రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. లైడార్ సర్వే అనంతరం డీపీఆర్ తయారు చేసి, శాశ్వతముంపు నివారణకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబుకి అందజేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన మేరమెట్ల హైస్కూల్ విద్యార్థులు




**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మెదరమెట్ల లోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కిల్ కాంపిటీషన్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి సోమవారం ప్రతిభా పురస్కారం, నగదును అందుకున్నారు. వారిలో షేక్ యెహ సినా కేసర్, హర్షిని, కీర్తన, దివ్య లు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హెచ్ఎం అంజనీ దేవి చెప్పారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న రమ్య లత గైడ్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. మొదటి స్థానం పొందిన వారికి 25 వేలు నగదు పొందినట్లు పేర్కొన్నారు. తమ పాఠశాలలో 6 నుంచి 10 వ తరగతి విద్యార్థుల వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆమె తెలియజేశారు.

# ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పిన అద్దంకి డిపో మేనేజర్!



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణ ఆర్టీసీ డిపో నుంచి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు, కాకినాడ, చిత్తూరు కడప, అనంతపురం లకు 50 కేజీల బరువు గల పార్సిల్లకు డోర్ డెలివరీ సౌకర్యం ఉంటుందని డిఎం రామ్మోహన్ రావు మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. పట్టణ పరిధిలో 10 కిలోమీటర్ల వరకు ఈ సౌకర్యం ఉంటుందని చెప్పారు. నిర్ణయించిన చార్జీలు మాత్రమే ఉంటాయని రామ్మోహన్ రావు తెలియచేశారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ముక్కోటి పర్వదినం సందర్భంగా భక్తులకు ప్రసాదంఅందజేత పందేటి సాంబశివరావు

## గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు.

**గుంటూరు జిల్లా ఇంచార్జ్ జాన్ బాబు డిసెంబర్ 30 క్రైమ్ కౌంటర్ న్యూస్** ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ తో పాటుగా లక్ష వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షులు, సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు తెలిపారు. మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తజన సందడి వెల్లివిరిసింది. ఈ పవిత్ర దినాన స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వారం దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం వద్ద గంగా భగీరథ సంక్షేమ సంఘం, గంగా భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాలమైన భక్తజన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులు, చైర్మన్ పందేటి సాంబశివరావు నేతృత్వంలో భక్తులకు ప్రసాదాల పంపిణీతో పాటు తాగునీటి ఏర్పాట్లు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా లక్ష వాటర్ ప్యాకెట్లు సిద్ధం చేయగా, సుమారు 20 వేల మంది భక్తులకు నాలుగు రకాల ప్రసాదాలు ు పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం, రవ్వ కేసరి లను సాంబశివరావు స్వయంగా భక్తులకు ఆయన చేతుల మీదుగా ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా నిరంతరంగా భక్తజన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముక్కోటి పర్వదినానికే పరిమితం కాకుండా, మహాశివరాత్రి, మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తిరుణాల సమయంలోనూ భక్తులకు ప్రసాదాలు, తాగునీరు అందిస్తూ సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల అమావాస్య రోజున శివాలయం మెట్ల మార్గం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుతున్నామని పేర్కొన్నారు. భక్తుల సహకారం, సంఘ సభ్యుల అంకితభావంతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని పందేటి సాంబశివరావు స్పష్టం చేశారు.
ముక్కోటి పర్వదినం హిందువులకు అత్యంత పవిత్రమైనదని, ఈ రోజున ఉత్తర ద్వారం దర్శనం చేయడం ద్వారా మోక్ష ప్రాప్తి కలుగుతుందనే గాఢమైన విశ్వాసం ఉందన్నారు. భక్తుల సేవే లక్ష్యంగా గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, సేవా ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. భక్తులు ఈ సేవా కార్యక్రమాలను హర్షాతిరేకాలతో అభినందిస్తూ, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, గండికోట అచ్చయ్య, పేరుమళ్ళ సుబ్రహ్మణ్యం, కగ్గ శ్రీనివాసరావు, గండికోట రాజారావు, ఆకురాతి నాగేంద్రం, కొదాటి శ్రీనివాసరావు, కల్వకొల్లు గోపి బాబు, దుంపల సోములు, ముద్రబోయిన సుబ్బారావు, గండికోట దుర్గారావు, రెడ్డి వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, ముద్రబోయిన శ్రీనివాసరావు, కటారి విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనతో రాష్ట్రానికి కొత్త ఉత్సాహం: ఎమ్మెల్యే ఏలూరి

- పాలనలో ప్రజాస్వామ్యానికి నూతన దిశ
- ప్రజా సంక్షేమంలో చారిత్రాత్మక విజయాలు
-సూపర్ సీక్స్ తో సంక్షేమ విప్లవం
- ప్రజాభిప్రాయం మేరకు నూతన జిల్లాలు
- సీఎం చంద్రబాబు పాలన దేశానికి ఆదర్శం
- స్వర్ణాంధ్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో కూటమి ప్రభుత్వం చరిత్రాత్మక విజయాలను సాధించిందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఈ మేరకు ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం %-% ప్రభుత్వ బాధ్యత" అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని తెలిపారు. ముఖ్యంగా తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు నేరుగా లబ్ధి చేకూరిందని, ఇది దేశంలోనే ఓ వినూత్న కార్యక్రమమని అన్నారు.
అన్ని వర్గాల అభ్యున్నతికే...
అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మహిళలు రైతులు కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ స్త్రీ శక్తి పథకం కింద ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయని, ఇందుకోసం రూ.1,144 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఎక్కడైనా పింఛన్ పొందే వెసులుబాటు కల్పించడంతో పాటు, మత్స్యకారులకు భరోసా,
నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం, అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాది మందికి భోజనం అందించడం ప్రభుత్వ సామాజిక బాధ్యతకు నిదర్శనమన్నారు. విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు, మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టామని, 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. డిజిటల్ హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ, ఎన్టీఆర్ బేబీ కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలు విద్యా%-%ఆరోగ్య రంగాల్లో కొత్త దిశ చూపుతున్నాయని పేర్కొన్నారు.
పరిశ్రమలు %-% ఉపాధి %-% పెట్టుబడులు...
సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం రాష్ట్ర ఆర్థిక బలాన్ని సూచిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.
విశాఖ ఐటీ హబ్, అమరావతి అభివృద్ధి, సెమీకండక్టర్ పరిశ్రమలు, క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో రాష్ట్రం భవిష్యత్తు వైపు దూసుకుపోతోందన్నారు.
సాగునీరు %-% మౌలిక వసతులు...
పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులకు వేగం పెరిగిందని, భూగర్భ జలాలు 6.08 మీటర్ల వరకు పెరిగాయని చెప్పారు. రికార్డు స్థాయిలో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.8,120 కోట్లు చెల్లించామని తెలిపారు.
పారదర్శక పాలన %-% ప్రజలతో ప్రభుత్వ అనుసంధానం
వాట్సాప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, స్పీడ్ ఆఫ్ డెలివరీ ద్వారా ప్రజలకు తక్షణ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.
గ్రామ స్థాయిలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, 13,326 గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం లో అనాలోచితంగా అస్తవ్యస్తంగా ఏర్పాటుచేసిన జిల్లాలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం 26 జిల్లాలను ప్రజల అభిప్రాయాలు మేరకు 28 జిల్లాలుగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం కాదు%ౌ%చేసే ప్రతి పని ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం"అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు.

# నూతన తాహశిల్దార్ గా డి.వి.బి వర కుమార్ దుర్గి మండలానికి బాధ్యతలు.

**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా, దుర్గి మండలానికి నూతన తహసిల్దార్ గా డి.వి వర కూమార్ ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు ఆయన అధికారంగా బాధ్యతలు సేకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో, సిబ్బందితో కలిసి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమము నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం వరకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు, పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం సేకూరేలా పనిచేస్తానని తెలిపారు. రెవిన్యూ శాఖకు సంబంధించిన పనులను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భూ సమస్యలు ధ్రువీకరణ పత్రాల జారీ వంటి అంశాల్లో ప్రజలకు త్వరి తగతిన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నూతన తహసిల్దార్ బాధ్యతలు స్వీకరించడం పై కార్యాలయం అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.



# అన్నదానం లో ఉన్న తృప్తి మరేందులో లేదు




**బిక్కవోలు క్రైం కౌంటర్ డిసెంబర్ 30.** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన మల్లిడి వెంకటరెడ్డి (సాయి రాం రైస్ ఇండస్ట్రీ )భార్య బాల శిరోమణి పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. ఎదుటి వారి ఆకలి తీర్చడంలో ముందు వరుసలో ఉండే వెంకటరెడ్డి కుటుంబం అనేక సందర్భంలలో ఇక్కడ అన్నదానం కు అండగా నిలిచి పేదవారికి సాయం అందించారని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాల శిరోమణి మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడం ద్వారా ఆ పరమేశ్వరుడి కి సేవ చేసినట్లు భావిస్తానని ఆమె తెలిపారు.ఒక పక్క సేవాభావం మరోపక్క భక్తిభావం తో తోటి వారికి సాయం అందిస్తున్న వెంకటరెడ్డి బాల శిరోమణి దంపతులను ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని బాల శిరోమణి ని ఆశీర్వాదించారు.పుట్టినరోజు జరుపుకొంటున్న బాల శిరోమణి కి ఆమె భర్త వెంకటరెడ్డి, కుమారుడు రామ కృష్ణా రెడ్డి కుమార్తె సత్య గౌరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కృష్ణా రెడ్డి వెంకట రెడ్డి కుటుంబం తమ ట్రస్ట్ కి ఎంతో అండగా వుంటున్నారని తెలుపుతూ బాల శిరోమణి కి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు.

# రైతులు ధాన్యం కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## – అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఉషశ్రీ

**(బెల్లంకొండ) (క్రైమ్ కౌంటర్) (నాయక్ )** కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రైతులను దృష్టిలో ఉంచుకొని రైతులకు మేలు జరిగే విధంగా కూటమి ప్రభుత్వం ప్రతి మండలానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి . డి ఆర్ డి ఏ ద్వారా రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాలకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని సదుద్దేశంతో ఈ నూతన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని మండల డి ఆర్ డి ఎ. ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ ఉషశ్రీ తెలిపారు మండలంలో నాగిరెడ్డి పాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో క్లస్టర్ కోఆర్డినేటర్ సైదా మండలంలో మూడు లారీలు ధాన్యాన్ని నాగిరెడ్డిపాలెం నందరాజుపాలెం వన్నాయపాలెంగ్రామాల్లో ధాన్యాలను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# తమ్మవరంలో ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ప్రజల వద్దకు ప్రవీణ్" 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమాన్ని పెదకూరపాడు మండలం తమ్మవరంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . 26వ రోజు తమ్మవరం గ్రామ ప్రజలు ప్రత్యక్షంగా తెలిపిన సమస్యలను స్వయంగా విని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు మంచి సంతృప్తి వ్యక్తం చేశారన్న ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి చర్యలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఎమ్మార్వో ఎన్. ధనలక్ష్మి డిప్యూటీ ఎండిఓ , మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, ఏటుకూరి రత్నకుమార్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు, ముంతాజ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అద్దంకిలో పట్టపగలే బరితెగించిన దొంగలు



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణంలో వృద్ధురాలు పై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి మెడలో ఉన్న బంగారు ఆభరణాలు దోచుకు వెళ్లిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సుశీల అనే మహిళ భర్తతో కలిసి గుడికి వెళ్లి వస్తూ ఉండగా వీరిపై దాడి జరిగింది. సమాచారం అందుకున్న సిఐ సుబ్బరాజు ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న బాధితురాలు దగ్గరకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడలో బంగారపు గొలుసు, నల్లపూసల గొలుసు, ముత్యాల దండ దోచుకొని పరారయ్యారని బాధితురాలు తెలిపింది. ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు సిఐ చెప్పారు.

# వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్గా లింగా బ్రహ్మయ్య ప్రమాణస్వీకారం.





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి రెంటచింతల, కారంపూడి మండలాలకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా లింగా బ్రహ్మయ్య అధికారంగా బాధ్యత స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, ప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం లింగా బ్రహ్మయ్య మాట్లాడుతూ తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.మార్కెట్ యార్డు పరిధిలోనే రైతులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం పంటలకు నాణ్యమైన ధరలు అందేలా చర్యలు చేపట్టడం,మార్కెట్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు అనుకూల విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అందరు సహకారంతో ముందుకు సాగుతామని లింగా బ్రహ్మయ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, రెంటచింతల నాయకులు,ఓటమి సభ్యులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు కీలక సూచనలు చేసిన ఏవో వెంకటకృష్ణ



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మండలంలోని మైలవరం, ఉప్పలపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు సాగు చేసిన పంటకు తప్పనిసరిగా పంట నమోదు చేయించాలని అన్నారు. మొక్కజొన్న ను మార్క్ ఫెడ్ ద్వారా అమ్ముకోవాలంటే పంట నమోదు ఉండాలని వెంకటకృష్ణ సూచించారు. అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని రైతులు గమనించాలని కోరారు.

# పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నాదెండ్ల కల్పన





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శిగా పెదకూరపాడు గ్రామానికి చెందిన నాదెండ్ల కల్పన ను చంద్రబాబు నియమించారు . ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెదకూరపాడు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గా రికి మండల నాయకులతో కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు నాదెండ్ల కల్పన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ రత్నకుమార్, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, సీనియర్ నాయకులు బెల్లంకొండ గోపాలరావు, మద్దినేని వెంకట సత్యనారాయణ, గ్రామపార్టీ అధ్యక్షులు చెన్నుపాటి బుల్లిబాబు, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న కార్యకర్తలు నాయకులు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను తిరిగి అప్పగించిన ఎస్ఐ



**కారంచేడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న పలువురి బాధితులకు మంగళవారం పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ఖాదర్ బాషా వారికి తిరిగి అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అతి తక్కువ కాలంలోనే మొబైల్ ఫోన్లను కనుగొన్నట్లు ఎస్సై చెప్పారు. ఈ సందర్భంగా బాధితులు త్వరగా ఫోన్లను అప్పగించిన ఎస్సై ఖాదర్ భాషా కు కృతజ్ఞతలు తెలియజేశారు.




**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పొదిగంట నాగేశ్వరావు** పలనాడు జిల్లా పెదకూరపాడు నియోజవర్గం అమరావతి మండలం వైకుంఠపురం గ్రామం లో వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వారమున దర్శనము ద్వారా భక్తులకు పూర్వజన్మల పాపాలు తొలగి ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ద్వారా ప్రతి కుటుంబం అష్ట ఐశ్వర్యాలతో కృపకు పాత్రులై ప్రతి కుటుంబం ఈ యొక్క వైకుంఠ ఏకాదశి రోజు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యం వైకుంఠ ఏకాదశి రోజున చాలా పవిత్రమైన రోజు కనుక భక్తులు వేలాదిమంది అమరావతి మండలం వైకుంటపురం చిన్న తిరుపతి వలె భావించి క్రోసూరు మండలం శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి టెంపుల్స్ భక్తులు తరలి వెళ్ళినారు



**అచ్చంపేట మండలం క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామంలో సంపంగి కృష్ణ మృతి పట్ల విషయం తెలిసిన వెంటనే అచ్చంపేట మండలం సిపిఐ కార్యదర్శి షేక్ బుజ్జి మీరే సబ్బుడే సిపిఐ సీనియ పున్న కోటేశ్వరావు మధు సంపంగి కృష్ణ తమ్ముడైన సిపిఐ కార్యదర్శి సంపంగి కొండలు క్రోసూరు సిపిఐ మండల కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు మృతి చెందిన కృష్ణకు పూలమాలవేసి సంతాపం తెలియజేస్తూ కృష్ణ భార్యకు నీ భర్తకు వచ్చే పింఛను నీకు వచ్చే విధంగా చేస్తామన అచ్చంపేట సిపిఐ మండల కార్యదర్శి షేక్ బుజ్జి మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులందరికీ సంతాపరత్నం తెలియజేసినారు

## గుంటూరు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా కంతేటి బ్రహ్మయ్య



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కి సభ్యుడుగా తాడికొండ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య నియమితులయ్యారు. గుంటూరు జిల్లా మేజిస్ట్రేట్ కలెక్టర్ తమిమ్ అన్సారియా బ్రహ్మయను నియమించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ కలెక్టర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని నామీద నమ్మకముతో అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తానని తెలియజేశారు. ఎస్సీ ఎస్టీల రక్షణ కొరకు 1989 లో ఏర్పాటు చేసిన చట్టమును ఎవరైనా దుర్వినియోగపరిస్తే అలాంటి వారి మీద చర్యలు తీసుకొనుట కొరకు నా వంతు కృషి చేస్తాను బ్రహ్మయ్య అన్నారు.


## ఘనంగా నిర్వహించిన ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమం



**పెద్దవడుగురు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 30 రిపోర్టర్ సి. రాము:** అనంతపురం జిల్లా పెద్దవడుగురు గ్రామం నరసింహా కాలనీ లో ఉండే అహోబిలం నరసింహ స్వామి ఆలయం లో ఏకాదశి సందర్బంగా స్వామి వారికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ హిందువులకు అత్యంత ముఖ్యమైన పర్వదినం వైకుంఠ ఏకాదశి ఈ రోజున భక్తులు ఉపవాసం ఉండి నరసింహ స్వామికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను చేస్తారు. ఈ రోజున స్వామిని పూజిస్తే జీవితంలోని బాధలు, సమస్యలు తొలగిపోతాయని నమ్ముతారు. కాగా, ఏడాది పొడవునా అన్ని ఏకాదశులను సరిగ్గా పాటించలేని వారికి.. ఈ వైకుంఠ ఏకాదశి ఒక అరుదైన అవకాశంగా చెబుతారు అని తెలియజేశారు. అనంతరం ఎల్లమ్మ కు అలంకరణ చేసి పూజా కార్యక్రమం నిర్వహించి స్వాములవారి తీర్థ, ప్రసాదలను భక్తులకు అందజేశారు.

# వార్త పత్రికలు ప్రజల గొంతుకాగా పనిచేయాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం :** కాలమాన ప్రతులను ఆవిష్కరించిన లోక్ జనశక్తి పార్టీ( రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పత్రికలు ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారదిగా ఉంటూనే ప్రజా సమస్యల పై వారి గొంతుకై నిలవాలని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పార్టీ జిల్లా కార్యాలయంలో పలనాడు వార్త కాలమాన ప్రతుల ఆవిష్కరణలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, విధానాలు ప్రజలకు అలాగే ప్రజా సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ ఏమైనా ప్రజా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు పత్రికలు వారి గొంతుకై నిలబడాలని ఆయన సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంలో జరిగే ప్రతి సమాచారం క్షణాల్లో తెలుస్తోందని పత్రికలు ఆ సాంకేతికతను అందిపుచ్చుకొని వస్తావాలు సమాజానికి తెలియజేయాలనీ ఆయన చెప్పారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)(ఎ ) ప్రకారంగా బావ ప్రకటన స్వేచ్ఛ ఉన్నదని పోటీ ప్రపంచంలో టీఆర్ పీ ర్యాంకుల కోసం అవాస్తవాలను వస్తావాలుగా చిత్రీకరించి ప్రజలు, సమాజాన్నీ తప్పుదోవ పట్టించె విధంగా వార్తలు ఉంటే పాఠకులు దూరం కావటంతో పాటు న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఆయన తెలిపారు. అనంతరం పత్రిక కాలమాన ప్రతులను ఆయన ఆవిష్కరించి ఒక్కొక్కరికి అందజేశారు. పది సంవత్సరాలుగా పత్రికను నడుపుతున్న మేనేజింగ్ డైరెక్టర్ నామాల కొండలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నాయకులు మోటమర్రు ప్రసాద్, రత్తయ్య, కొరబండి రాబర్ట్, షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు ఆయన వెంట నాయకులు మహంకాళి వెంకట్రావ్, షేక్. సుభాని తదితరులున్నారు.


# తమ్మవరం లో ఎమ్మెల్యే ప్రవీణ్ కి బ్రహ్మరథం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం తమ్మవరం గ్రామంలో గ్రామ మైనార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బాజీ సలాం ఆధ్వర్యంలో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కు మంగళవారం కార్యకర్తలు నాయకులు బ్రహ్మరథం పట్టారు గ్రామమంతా ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే గ్రామ సమస్యలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో.. ముక్కోటి ఏకాదశి వేడుకలు






**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** చీరాల ఆర్టీసీ బస్టాండ్ లో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని.. స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైకుంఠ ద్వార దర్శనం ద్వారా శ్రీనివాసుని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన లక్ష్మిపద్మావతి అమ్మవారి ఒడిలో సేదతీరుతున్న వైకుంఠనాథుడి దృశ్యం ఆకట్టుకుంది. ఆలయ అర్చక స్వాములు, కమిటీ ప్రతినిధులు విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంపిణి చేశారు.

# పేరు సోములలో వైభవంగా వైకుంఠ ఏకాదశిని నిర్వహించిన శ్రీసద్గురు రామ్మోహన్ స్వామి

**క్రైమ్ కౌంటర్ న్యూస్ : సంజామల** మండల కేంద్రంలోని పేరు సోముల గ్రామం నందు మంగళవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ సద్గురు రామ్మోహన్ స్వామి వారి ఆధ్వర్యంలో పేరు సోముల గ్రామంలోని విష్ణుగంటి శ్రీ లక్ష్మి కంబగిరి స్వామి వారి దేవాలయంలో వైభవంగా వైకుంఠ ఏకాదశిని కోలాట కార్యక్రమం మరియు నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయానికి వేలాదిమంది భక్తులతో వివిధ తెలుగు రాష్ట్రాల నుండి తెలంగాణ నుండి భక్తజనులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని జరుగుతున్న కార్యక్రమాలను కనుల విందుగా చూసి భక్తజనాలు వేలాదిగా పాల్గొన్నారు





Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com